# ఫలాలను ఇస్తున్న ప్రకృతి వనాలు

దహెగాం,డిసెంబర్ 10 : గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన పల్లెప్రకృతి వనాలు సత్ఫలితాలను అందిస్తున్నాయి. ఎంతో దూరదృష్టితో ప్రకృతి వనాలు నిర్మించగా అవి ఇప్పుడు ఫలాలను అందిస్తున్నాయి. అదేవిధంగా ప్రకృతి వనాల్లో చెట్లు పెద్దగా పెరిగి ఆహ్లాదాన్ని పంచుతున్నాయి. మండలం లోని అన్ని పంచాయితీల్లోని ప్రకృతి వనాల్లో నాటిన అరటి, జామ, మామిడి, ఉసిరి తదితర పండ్ల మొక్కలను నాటగ అవి పెరిగి చెట్లుగా మారి ప్రస్తుతం పండ్లను అందిస్తు న్నాయి. మరికొన్ని పంచాయితీల్లోని ప్రకృతి వనాల్లో ప్రజలు మార్నింగ్ వాక్ చేస్తూ ప్రకృతిని ఆస్వాదిస్తున్నారు.




దహెగాం : కల్వాడ ప్రకృతి వనంలో కాయలు కాసిన అరటి చెట్టు

## విద్యార్థుల అ'పూర్వ'సమ్మేళనం



1963-71 సంవత్సరంలో పదో తరగతి చదివిన పూర్వ విద్యార్థులు

ఆసిఫాబాద్ టౌన్,డిసెంబర్10: జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1963–71 సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థులు 60 సంవత్సరాలు పూర్తైన సందర్భంగా నిర్వహించిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం జిల్లా కేంద్రంలోని వాసవీ గార్డెన్‌లో అంబరాన్ని అంటేలా సాగాయి. ఉదయం నుంచి సాయంత్రం వరకు వివిధ రకాల కార్యక్రమాలతో చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసేలా కార్యక్రమాలు ఆద్యంతం ఉత్తేజం నింపాయి. ఈ సందర్భంగా వ్యాఖ్యా తగా తాటిపల్లి జ్యోతి వ్యవహరించగా, వ్యక్తిత్వ వికాస నిపుణుడు ప్రదీప్ పాల్గొని ఇంపాక్ట్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 70 సంవత్సరాల వయసులో ఎక్కువగా శ్రమించకుండా అవసరమైన మేరకు మాత్రమే పనులు చేయాలన్నారు. కొంత వ్యాయా మం చేస్తే ఆరోగ్యం బాగుంటుందని తెలిపారు. 40 సంవత్సరాల వయసు నుంచి కుటుంబ బాధ్యతలతో సతమతమవుతున్న వారు కొంత ఆధ్యా త్మికత వైపు దృష్టి కేంద్రీకరించాలని సూచించారు. పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ, ఆరు దశాబ్దాల కిందటి తన స్నేహితులను కలుసుకునే అవ కాశం వచ్చినందుకు సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమం నిర్వహణకు ఆద్యంతం కృషిచేసిన సిర్ప అశోక్, మసాడే సునీల్‌కు పూర్వవిద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. తమ తరగతికి చెందినవారు కొంతమంది మృతి చెందగా వారికి రెండు నిమిషాలు మౌనం పాటించారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు టీఆర్ అశోక్, సాయిని మధుకర్, గుండా బాలేష్, కాసం మధుకర్, తాటిపెల్లి రాజేశ్వర్, లక్ష్మినారాయణగౌడ్, అనంతలక్ష్మి, అన్నపూర్ణ, సరోజిని, వినాయకరావ్, జగన్నాథం పాల్గొన్నారు.

## సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లపై సమీక్ష

- ఫిబ్రవరిలో 21 నుంచి 24 వరకు జరుగనున్న జాతర

కాగజ్‌నగర్ ఎస్పీఎం కాలనీ, డిసెంబర్10 : కాగజ్‌నగర్ మండలం లోని పెద్దవాగు సమీపంలో కొలువైన సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద ప్రతి రెండేళ్లకు ఒకసారి నిర్వహించే జాతర ఏర్పాట్లపై ఉత్సవ కమిటీ సభ్యులు ఆదివారం సమావేశం నిర్వహించారు. రానున్న ఫిబ్రవరిలో 21 నుంచి 24 తేదీ వరకు జరిగే జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలె త్తకుండా తీసుకోవాల్సిన చర్యలపై చర్చించుకున్నారు. ఈ సమావేశంలో కమిటీ అధ్యక్షుడు తుమ్మ రమేశ్ మాట్లాడుతూ, ముఖ్యంగా రోడ్డు, మంచి నీటి సౌకర్యం ఏర్పాటు చేసి, జాతరలో రద్దీని తట్టుకునే విధంగా పరిసర ప్రాంతాలను చదును చేయాలని, వాటికి సంబంధించిన పనులపై నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. ఈ సమావేశంలో కమిటీ కార్యదర్శి పోలోజు శ్రీనివాస్, ముఖ్య సలహాదారులు సి.పి.రాజ్‌కుమార్, మంద రాజయ్య, సభ్యులు ఆవదూత శ్రీనివాస్, పిరిసింగుల శ్రీనివాస్, బోమెల వెంకటేశ్, దొంతమల్ల వెంకటేశ్, పిరిసింగుల తిరుపతి, కోట శంకర్, రాజే శ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.



సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లు పై సమీక్షిస్తున్న కమిటీ సభ్యులు

## సాదాసీదాగా సర్వసభ్య సమావేశం




సిర్పూర్(యు) : మాట్లాడుతున్న జిల్లా గ్రంథాలయ చైర్మన్ కనక యాదవరావ్

సిర్పూర్(యు) డిసెంబర్ 10: మండలకేంద్రం లోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎం పీపీ తొడసం భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో ఆదివారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సందర్భంగా జిల్లా గ్రంథాలయ చైర్మన్ కనక యాదవరా వ్ మండల వివిధ శాఖల అధికారులకు వారు చేస్తు న్న అభివృద్ధి పనులు, మండలంలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మండలం అభివృద్ధి చెందాలంటే అధికారులు, ప్రజాప్రతిని ధులు, అనుసంధానంతో పనిచేస్తూ గ్రామాల్లో నెల కొన్న సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ప్రభుత్వం అందించే పథకాలు ప్రజలకు అందేలా చూడాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీ టీసీలు, సర్పంచ్‌లు, అధికారులు ఉన్నారు.

## ఆరె కులస్తులు రాజకీయాల్లో రాణించాలి




సమావేశంలో పాల్గొన్న సంఘం నాయకులు

ఆసిఫాబాద్ అంబేద్కర్‌చౌక్, డిసెంబర్ 10 : జిల్లాలోని ఆరె కులస్థులు రాజకీయాల్లో రాణించా లని ఆరె సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు బొట్టు పల్లి జయరాం పేర్కొన్నారు. ఆదివారం జిల్లా కేం ద్రంలోని భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ, ఆరె కులస్థులు అన్ని రంగాల్లో వెను క బడి ఉన్నారని కులస్తులందరూ ఏకతాటిపై ఉండి అన్ని రంగాల్లో ఎదగడానికి ప్రతి ఒక్కరూ సహ య సహకారాలు అందిపుచ్చుకోవాలన్నారు. రాను న్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆరె కులస్తులు సత్తా చాటి రాజకీయపరంగా ఎదగాలన్నారు. ఈ కార్య క్రమంలో ఆరె సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కోలే బిక్కాజి, ఆసిఫాబాద్ డివిజన్ అధ్యక్షుడు తిరు పతి, ప్రధాన కార్యదర్శి మారుతి మండలాధ్యక్షుడు గెడేకర్ సంతోశ్, సంఘ నాయకులు, కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప ఆలయంలో కొనసాగుతున్న పూజలు

ఆసిఫాబాద్ అంబేద్కర్‌చౌక్ డిసెంబర్ 10: జిల్లా కేంద్రంలో పెద్దవాగు ఒడ్డున గల అయ్యప్ప ఆలయంలో పూజలు కొనసాగుతున్నాయి. ఆది వారం కమిటీ అధ్యక్షుడు వేణుగోపాల్, ప్రధాన కార్యదర్శి వెంకట్ గౌడ్ ల ఆధ్వర్యంలో ప్రత్యేక పూ జలు నిర్వహించారు. ప్రతిరోజు నిర్వహించే పూజా కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొ నాలని కోరారు. అయ్యప్ప స్వా ములకు ఆలయం లో నిత్యాన్నదానం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వివిధ పనులను నిమిత్తం జిల్లా కేంద్రానికి వచ్చే అయ్యప్ప స్వాములు ఆలయానికి వచ్చి బిక్ష స్వీక రించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో కోశా ధికారి చంద్రమోహన్, సభ్యులు మోహన్, బట్టు



పూజలో పాల్గొన్న అయ్యప్ప స్వాములు

పల్లి సంతోశ్, సతీశ్, చిట్టిమల్ల సం తోష్, బాల రాము, దూడల అశోక్, మడావి శ్రీనివాస్, మహే శ్, శ్యాంసుందర్, స్వాములు పాల్గొన్నారు.



రెబ్బెనలో మాట్లాడుతున్న ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉపేందర్

## ఆటోడ్రైవర్ల కుటుంబాలను ఆదుకోవాలి

రెబ్బెన, డిసెంబర్ 10 : కాంగ్రెస్ సర్కారు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రవేశపెట్టడం గొప్ప విషయమని, ఆటో డ్రైవర్లను కూడా మానవత దృక్పథంతో ఆదుకోవాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్య దర్శి బోగే ఉపేందర్ కోరారు. రెబ్బెనలో ఆదివారం ఆయన మాట్లాడుతూ, సుమారు 15లక్షల మంది ఆటోల మీద ఆధారపడి జీవనం కొనసాగిస్తు న్నారని, సర్కారు వీరిని ఆదుకోకపోతే వారి బతుకులు రోడ్డున పడే ప్రమా దం ఉందన్నారు. అంతంత మాత్రం గిరాకీతో ఆర్థిక ఇబ్బందులు పడు తున్న డ్రైవర్లు ఉచిత ప్రయాణం వల్ల ఆటోలు నడిపే పరిస్థితి ఉండదని దాని వలన ఫైనాన్స్ కట్టలేక ఆటోలను కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. ఆటో డ్రైవర్లకు జీవన భృతి క్రింద ప్రతి నెల 10వేల రూపాయలు సర్కారు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ మండలా ధ్యక్షుడు బోంగు నర్సింగరావు, మాజీ అధ్యక్షుడు గోడిసెల వెంకటేశ్వర్ గౌడ్, డ్రైవర్లు కృష్ణ, వెంకటేశ్, కల్యాణ్, మల్లేశ్, ఉమేశ్‌గౌడ్, జగన్, శంకర్, ప్రశాంత్, నందు, విజయ్, బాబా, తిరుపతి పలువురు ఉన్నారు.

## అన్ని గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలి

వాంకిడి, డిసెంబర్ 10 : రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు మహాలక్ష్మి పథకం అమలు చేస్తుండడంతో మండలంలోని ఇంధాని, సావాతి,ధాబా,కనర్‌గాం,ఖమాన,చౌపన్‌గూడ వంటి బీటీ రోడ్డు సౌకర్యం ఉన్న అన్ని గ్రామాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని మం డల ప్రజలు,మహిళలు కోరుతున్నారు. బస్సుల్లో ప్రయాణించిన మహి ళలు మాట్లాడుతూ బస్సుల సంఖ్య పెంచాలని లేకపోతే బస్సుల్లో రద్దీ పెరిగి పిల్లలతో ప్రయాణం చేయలేక పోతామని పేర్కొంటున్నారు.

## సామాజిక సేవే లక్ష్యం



పెంచికల్ పేట్ : పేదలకు రగ్గులు అందజేస్తున్న సామాజిక కార్యకర్త ప్రకాశ్

పెంచికల్‌పేట్, డిసెంబర్10 : నిరుపేదలకు సామాజిక సేవ చేయడమే తన లక్ష్యమని సామాజిక కార్యకర్త చప్పిడే ప్రకాశ్ అన్నారు. ఆదివారం మండలంలోని బొంబాయిగూడ గ్రామానికి చెందిన నిరుపేద కుటుం బాలకు చెందిన 50 మందికి తన తండ్రి జ్ఞాపకార్థంగా ఉచితంగా రగ్గులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కరోనా నుంచి తన వంతుగా ఏదో ఒక సహాయం నిరుపేదలకు చేస్తున్నాని చెప్పా రు. మండలంలోని ప్రజాప్రతినిధులు, అధికారులు సహకరిస్తే ప్రజలకు మరిన్ని సేవా కార్యక్రమాలను చేసేందుకు ముందుంటానని తెలిపారు. ఆయనతోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న 'ఉపాధి' తనిఖీలు

జైనూర్, డిసెంబర్ 10 : ఉపాధిహామీ సామాజిక తనిఖీలో భాగం గా మండలంలోని అందుగూడా, గోండుగూడా, చింతకర, భూషి మెట్ట, పాట్నాపూర్, గుడామామడ, జెండాగూడ, జంగావ్,గౌరీ, రామ్‌నాయక్ తండా, గ్రామపంచాయతీలలో సర్పంచుల ఆధ్వ ర్యంలో ఆదివారం గ్రామ సభలు నిర్వహించారు. ఈ కార్య క్రమంలో మండల ఎంపీపీ కుమ్ర తిరుమల విశ్వనాథ్ పాల్గొని ఆయా గ్రామ పంచాయతీల గ్రామసభలో ఆమె మాట్లాడుతూ, గత 2001 నుంచి 2023 వరకు చేసినటువంటి ఉపాధిహామీ పనుల్లో గ్రామాల సామాజిక తనిఖీలు నిర్వహిస్తున్నామని చెప్పారు. సర్పంచ్‌లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, టీఏలు,సామాజిక తనిఖీలకు సహకరించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో జాతీయ ఉపాధిహామీ మండల ఏపీవో నగేశ్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, గ్రామ స్తులు , ఉపాధిహామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి సభ్యత్వ నమోదు

ఆసిఫాబాద్, డిసెంబర్ 10 : పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో మండ లంలో పద్మశాలీల కుటుంబ వివరాలు, సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని సోమవారం నుంచి నిర్వహిస్తామని జిల్లా అధ్యక్షుడు ఇరుకుల్ల ఆంజనే యులు ఆదివారం ప్రకటనలో తెలిపారు. సభ్యత్వ నమోదు కార్యక్రమా నికి పద్మశాలీలు సహకరించి వివరాల అందజేయాలని కోరారు. ఈ కార్య క్రమం పూర్తిస్థాయిలో విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ సహ కారం అందించాలని విజ్ఞప్తి చేశారు.